స్థాపితము 1.26 5 నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 220 • హైదరాబాద్ శనివారం 25-8-62 • 4 పేజీలు 7 నయాపైసలు

10378

వైద్యుల కేంద్ర సర్వీస్ ప్రతిపాదన

హైదరాబాద్, ఆగస్టు 24

భారత ప్రభుత్వం సూచించిన విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వైద్యుల కెంటర్ పూల్ ను ఏర్పాటు చేయుటకు సుముఖంగా ఉన్నది.

ఈవిధంగా వైద్యుల కేంద్ర సర్వీస్ నిర్మాణంవల్ల ఈ సర్వీస్‌కయి అభ్యర్థులు ఎన్నిక చేసవలసిన స్కేళ్ళ నిర్ణయం కేంద్రం స్వీకరిస్తుంది. ఆయా రాష్ట్రాలు ఈ సర్వీసులకి తమ కోటాను గ్రహిస్తాయి.

ఇప్పుడు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఇండియన్ పోలీస్ సర్వీస్‌లు ఉన్నాయి. ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే ఇదిమూడవ సర్వీస్ అవుతుంది.

గొప్ప వేలం అమ్మకం

సుల్తాన్‌బజార్‌లో గవర్నమెంట్ మెడికల్ కాలేజి ఎదుట ప్లాట్ నెం: 4-4-525 నుండి 527 వరకు గల వాటిని 26-8-62 ఆదివారం ఉ: 10-0 గం: కు తేది వేలములో బహిరంగముగ అమ్మబడును ప్రముఖ వ్యాపార కేంద్రమున గలదు. ఈ పదవ కాశము ను పోగొట్టుకోకండి.

ఐ ద్రి విషాల్

వ్యక్తిత్వ, పబ్లిక్ అక్షనీర్స్,

ప్రాపర్టియిటర్స్: యూనియన్ ఆక్షన్‌హాల్,

సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

అస్సాం, బీహార్ రాష్ట్రాలలో వరదల ఉధృతం

చైనా - పాక్ సరిహద్దు చర్చలు:

ఇండియా ఆక్షేపణకు పాక్ తిరస్కారం

కాశ్మీర్‌పై భారతసార్వభౌమాధికారం తాముగాని అంతర్జాతీయసమితిగాని గుర్తించనేలేదని జవాబు

కరాచీ, ఆగస్టు 24

పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్‌కు - చైనాకు మధ్య సరిహద్దుల నిర్ణయానికై ఉభయ ప్రభుత్వాలూ పూనుకుంటున్నందుకు భారత ప్రభుత్వము తెలిపిన ఆక్షేపణను పాకిస్తాన్ ప్రభుత్వము కోరి పుచ్చింది. ఇండియా వకాల్తాని జవాబిస్తూ పాకిస్తాన్, కాశ్మీర్‌పై ఇండియా సార్వభౌమాధికారాన్ని తామెన్నడూ గుర్తించనేలేదు కాబట్టి యీ ఆక్షేపణను పరిగణించబోమన్నది.

పాకిస్తాన్ విదేశాంగ వ్యవహారాల శాఖ కార్యదర్శి జనరల్ అగాసాహెబ్ మాట్లాడుతూ చైనాతో సరిహద్దుచర్చలు జరపడానికి తన ప్రయత్నాల్లో తాను ఉండడానికే పాకిస్తాన్ నిర్ణయించుకున్నట్లు ప్రకటించాడు.

చైనాతో పాకిస్తాన్ రాయబారిగా నియమించబడిన మేజర్ జనరల్ ఎస్. ఎ. ఎం. రజా పెకింగ్‌కు చేరక విమానం ఉభయదేశాలమధ్య చర్చలకు ప్రయత్నాలు ప్రారంభం కాగలవట.

ఉభయ ప్రభుత్వాల చర్చలూ విజయవంతముగా ముగిసిన పిమ్మట పాకిస్తాన్ - చైనాలు ఒక తాత్కాలిక ఒప్పందాన్ని కుదుర్చుకోగలవనికూడా మొన్న జనరల్ తెలిపాడు. ఇండియాతో కాశ్మీర్ సమస్య తేలిన పిమ్మట పాకిస్తాన్ చైనాతో నిరవధిక ఒప్పందము చేసుకుంటుంది.

[illegible] పాకిస్తాన్ [illegible] పాలుగొనాయని, చదువై పరిజ్ఞాన కమిషన్ గ్రామ ఎన్నికాలకు పంపుము పోవడమంటూ అక్కర గానీ పాకిస్తాన్ అగాసాహెబ్ వివరించాడు. పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్‌లో చైనా 4వేల చదరపు గజాల ప్రాంతాన్ని చైనా ఖాళీ యింపజేస్తున్నట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్ తన జవాబు పత్రాన్ని పంపిస్తూ జమ్మూ-కాశ్మీర్ ప్రాంతం భారతదేశాంతర్భాగమని పాకిస్తాన్ పరిగణించక పోవడమేకాక అభ్యర్థుల్యామితిమూడా గుర్తించలేదని తెలిపాడు. కాగా ఇండియా ఆక్షేపణ అక్రమమని పాకిస్తాన్ తెలిపింది. చైనాతో సరిహద్దు చర్చలకు పాకిస్తాన్ పూనుకున్నంత మాత్రాన కాశ్మీర్ సమస్యా పరిష్కారానికేమీ ఇబ్బంది ఉండదనికూడా పాకిస్తాన్ జవాబు పత్రములో తెలుపబడింది.

ఆర్.టి.సి. ఉద్యోగాలకు ఫోర్జరీ సర్టిఫికెట్లు

అనుమానంపై 84 మందిని నిర్బంధం

హైదరాబాదు, ఆగస్టు 24

ఆర్.టి.సి. అధికారులు చేపడ్డ ప్రకటన ప్రచారం ఉద్యోగాల కొరకు దరఖాస్తులు పంపిన అభ్యర్థులు అందజేసిన కండక్టర్ టెస్టుకు సర్టిఫికెట్లలో చాలవరకు ఫోర్జరీ చేయబడ్డాయని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో నగర పోలీసు అధికారులు ఆర్.టి.సి. కార్యాలయానికి మొన్నటి ఉద్యోగాల నిమిత్తము ఫోర్జరీ పత్రాలను పుపయోగించటం జరిగిందన్న అనుమానంతో 84 మందిని నిర్బంధంలోకి తీసుకొని వారిని విచారించగా విద్యార్హతలులేని వారికి ఫోర్జరీ సర్టిఫికెట్లుయిచ్చే ముఠా ఒకటి పనిచేస్తున్నట్లు రూఢి అయిందట.

అసిస్టెంట్ పోలీసు కమిషనర్ శ్రీ ఆర్. వి. సుబ్బారావు ఆధ్వర్యాన సెంట్రల్ క్రైం స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ అజ్జాద్ యీ విషయములో దర్యాప్తు చేస్తున్నారని చెప్పబడుతున్నది. (ఎ.ఎన్.ఎస్.)

కొత్తరకం ప్రేకులు

న్యూఢిల్లీ, ఆగస్టు 24

ఇండియన్ రవాణా పరిశోధనా సంస్థ ఒక కొత్తరకం పోక ఇనుము ప్రేక్ మూడ్‌ను కనిపెట్టింది; యీపోక ఇనుములో శాస్త్రరీతి ఎక్కువగా ఉంటుంది. ఈరకంపోకఇనుముపల్లప్రేకులు బాగా పనిచేస్తాయి; వాటి మన్నిక కూడా రెండు మూడు రెట్లు యెక్కువ. వీటిని ఇండియన్ రవాణా పరిశ్రమలో ప్రవేశపెట్టిన తరవాత సాలుకు సుమారు 5000 టన్నుల పోక ఇనుము ఆదా అవుతుంది.

ఏకోపాధ్యాయ పాఠశాలల్లో నూతనవేత

లుగా జరిగేనిధి

(మా. వి)

అన్నవరప్పల్లె, ఆగస్టు 24

మహబూబాబాదు నగరమునకు అయిదు మైళ్ళదూరంలో జరిగిన పోపురోడు పైగలఅన్నవరప్పల్లె గ్రామములోనున్న ప్రభుత్వ పాఠశాల మూసివేయబడి రెండు మాసములు కావచ్చినది. విద్యార్థులంతా చెదిరిపోయి పరివరగ్రామాల పాఠశాలలకు కొంత మంది వెళ్ళుచున్నారు. కొంత మంది స్వంత వ్యవసాయపనులలో ప్రవేశించారు ఇళ్ళపట్ల ఉపాధ్యాయుడు మహబూబునగరంలో పనికోసం పొందుచున్నాడు. ఈ పాఠశాల ఏకోపాధ్యాయ పాఠశాల కావటము వల్ల మరో ఉపాధ్యాయుడు ఇంతవరకు రాలేదు. పాఠశాల పత్రాలన్నీ యేమి గొండ పాఠశాల ప్రధానోపాధ్యాయుని స్వాధీనము చేయబడినట్లు తెలుస్తున్నది.

ఇదేకాక జిల్లా మొత్తములో దాదాపు 80 ఏకోపాధ్యాయ పాఠశాలల నిర్వహణ పూర్తిగా లోపించినట్లు కూడా తెలుస్తున్నది.

పాకిస్థాన్‌లో విధ్వంసక శిక్షణ కేంద్రాలు

చాలాతీవ్రమయినవని శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 24

విధ్వంసక కార్యకలాపాలలో పాల్గొనేవారికి శిక్షణనిచ్చే కేంద్రాలున్నవి పాకిస్థాన్‌లోగాని పాక్ అక్రమిత కాశ్మీర్‌లోగాని ఏర్పాటు కావడం చాలా తీవ్రమయిన విషయమని నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ అంశాన్ని భారత ప్రభుత్వము తరచు పాకిస్తాన్ వద్ద ప్రస్తావిస్తూనే ఉన్నదని ఇటీవల కొందరు విధ్వంసకులు పట్టుబడ్డారని వారికి శిక్షణనిచ్చే శిక్షణ కేంద్రాలున్నాయని తెలిపారని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈవిధ్వంసకుల శిక్షణ కేంద్రాలను గురించి పరిశీలించిన దృష్టికి మూడా కేంద్రించిందని అనుకుంటున్నానని శ్రీ నెహ్రూ తెలిపారు.

గత జూన్ 1 నుండి ఆగస్టు 15 లోగా పూంచ్ జిల్లాలో యుద్ధవిరమణరేఖను దాటివచ్చుటకు సన్నద్ధులు అయిన అయ్యోరని విధ్వంసకులపై తగు చర్యలు తీసుకోలేదుకాయని మూడా ఆయన అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు మంజూరీ ఇవ్వలేదు

లోకసభలో ఇరిగేషన్ శాఖామంత్రి పార్లమెంటరీ కార్యదర్శి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 24

శ్రీశైలం జలవిద్యుత్ పథకంపై నిర్మాణం ప్రారంభించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అనుమతి మంజూరు కాలేదని నేడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఇరిగేషన్ శాఖామంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎస్.ఎ. మెహదీ తెలియజేశారు.

మరికొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి అన్నిటికన్న చవుకగా ఉండేది కనుక పారిశ్రామిక పూర్తి నిమిత్తం కయారు అయితేగాని కేంద్రం అయన అన్నారు.

ఇంకా రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రాజెక్టు నిమిత్తం కేంద్రానికి చేరాల్సి ఉండట.

రామగుండంవిద్యుచ్ఛక్తికేంద్రం

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ కేవిన మరో ప్రశ్నకు జవాబిస్తూ సహాయ మంత్రి శ్రీ ఓ. వి. అళగేశన్ రామగుండం విద్యుచ్ఛక్తి కేంద్రం పూర్తి ఉత్పత్తిని అందజేయడంలేదని ఇందుకు కేంద్రం దిగుమతి చైనెస్సు ఇవ్వడములో జరిగిన జాప్యం మాత్రం కారణంకాదని చెప్పారు.

విదేశీద్రవ్యం విడుదలకై మంజూరీ 1962 మార్చిలో ఇవ్వబడిందని దిగుమతి చైనెస్సు దరఖాస్తు ఇంకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి చేరవలసి ఉందని మూడా శ్రీ అళగేశన్ తెలిపారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి అళగేశన్ హైదరాబాద్ నిజాంబాద్ నగరాల విద్యుచ్ఛక్తి అవసరాల పూర్తికై హైదరాబాద్‌లో 15 మెగావాట్ల గ్యాస్ టర్బైన్ ప్లాంటు స్థాపనకై కేంద్రాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కోరినమాటనిజమేనన్నారు.

ఈ రాష్ట్రంలో పది మెగావాట్ల శక్తిగల రెండు గ్యాస్ టర్బైన్ జనరేటర్ల ఏర్పాటుకు అవసరమైన [illegible]

సోమవారంనాడు చిత్తూరు ఉపఎన్నిక పరీక్షకు వెళ్లడి

పోలింగ్ ప్రారంభం, ప్రశాంతంగా ఎన్నికల ప్రచారం ముగింపు

చిత్తూరు, ఆగస్టు 24

చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గపు ఓటర్లు ఈసంవత్సరంలో మరొక మారు రేపు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు.

ఈ నియోజకవర్గంనుండి ఎన్నికైన శ్రీ ఎం.అనంతశయనం అయ్యంగార్ మిహోర్ గవర్నర్‌గా నియమింపబడిన సందున జారు తమ పదవికి రాజీనామా ఇవ్వడంతో ఈ ఉపఎన్నిక అవసరం ఏర్పడింది.

ముక్కోణపు పోటీలో అప్పుడు శ్రీ అయ్యంగార్ 24 వేలఓట్ల మెజారిటీతో గెల్చారు. 1952 మరియు 1957 జనరల్ ఎన్నికలలో గూడా కాంగ్రెస్ అభ్యర్థిని గెల్చుకున్నది.

ఇప్పుడు స్వతంత్రపార్టీ బాయకుడు రంగా కాంగ్రెస్ అభ్యర్థి టి. ఎస్. విశ్వనాథరెడ్డి మధ్య ముఖాముఖి పోటీ జరుగుచున్నది. వీరిద్దరు మొన్నటి జనరల్ మొన్నికల్లో కూడా, కాంగ్రెసేతరులుండి ఓడిపోయినవారే.

చిత్తూరులో మీడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఓటర్ల సంఖ్య 441 వేలు. ఈనియోజకవర్గములో కమీకులు, కన్నడులు గూడా ఉన్నారు. గత మూడు మాసాల నుండి ప్రొఫెసర్ రంగా ఈ నియోజకవర్గములో పరచారం చేసుకుంటున్నాడు. ఈతనికి మద్దతుగా సి. రాజాగోపాలాచారి ప్రజాపార్టీ అధ్యక్షులు కొమ్మెట్టి విశ్వనాథం, మరియు డి. ఎస్. కె. పటేల్ వారు ప్రచారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థికై కేంద్ర మంత్రి టి. టి. కృష్ణమాచారి, కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవయ్య, మద్రాస్ ముఖ్యమంత్రి కామరాజ్ నాడార్, మైసూర్ మంత్రి ఎం.వి. కృష్ణప్ప, రాష్ట్రముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి, రాష్ట్ర మంత్రి మండలి సభ్యులు కమ్యూనిస్టు పార్టీ ప్రచారం చేశారు. చిత్తూరు నియోజకవర్గములో 514 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నవి. 25 మంది ప్రభుత్వోద్యోగులు ఈ ఎన్నికయేర్పాట్లలో ఉన్నారు. ఓట్ల లెక్కింపు ఆదివారం ఆగస్టు 26 న ప్రారంభించి ఒకే పోలు జరుగుతుంది.

వచ్చే మార్చినుండి నగరంలో ఆస్తులపై కొత్త పన్నులు

హైదరాబాద్, ఆగస్టు 24

ఇంటనగరాల్లోని ఆస్తుల విలువకన్నా అంతకాలువేసే నిమిత్తం జరుగుతున్న బాల్యుయేషన్ అధికారుల వారి క్రింద పనిచేస్తున్నారు. వచ్చేటు కాలపరంలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పన్నులవిధిక్ పని ప్రారంభించబడుతున్నట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్‌లో 125 వేల ఇళ్ళు సికింద్రాబాద్‌లో 15725 ఇళ్ళు ఉన్నాయి. ప్రతి వాళ్ళకు ఆస్తుల విలువలు పునః పరిశీలించాల్సి ఉంటుంది.

ఆదాయం హెచ్చింపు పుద్దేశంతో భారీస్థలాలు, ఇండస్ట్రీ, వ్యవసాయ భూములు ప్రభుత్వ ఆస్తులు కూడా యీఆదాయపెట్టుబడి క్రిందకి తీసుకోబడుతున్నాయి.

బాల్యుయేషన్ అధికారుల రోజుకు 50 ఇళ్ళచొప్పున తిరిగిఆస్తులవిలువలు అంచనాలు కట్టుతారు. వారి పై అభ్యంతరాలుంటే తెలుపుకొనవచ్చు ఆ విన్నపం బిల్లులు పంపబడి 1963 మార్చిలోగా కొత్త పన్నుల వసూళ్ళకు పనులు పూర్తి చేయబడ గలవు.

వచ్చే మార్చి నుండి కొత్త పన్నుల వసూళ్ళు అమలు పరచబడతాయని తెలుస్తున్నది.

మేలిరకం విత్తనాలకై కార్పొరేషన్ స్థాపన

వచ్చే పార్లమెంటుసమావేశంలో బిల్లు ప్రతిపాదనకు అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 23

పార్లమెంటు వర్షాకాల సమావేశంలో జాతీయ విత్తనాల కార్పొరేషన్ ఏర్పాటుకు ఒకబిల్లు ప్రతిపాదింపబడుతుంది. వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి చాలాకుసుకాస్ సింగ్ తెలిపినట్లు దేవివత్వాత ఈ కార్పొరేషన్ స్థాపన జరుగుతుందని నేడు లోకసభలో తెలిపారు.

మేలిరకంవిత్తనాలప్రోత్సహించడం అందుకై అర్థికసాంకేతిక సహాయాన్ని ఇవ్వడం ఇట్టివిత్తనాలఉత్పత్తికి శిక్షణ పొందడాన్ని కల్పించడం అమ్మకానికి మార్కెటింగ్ వ్యవస్థను రూపొందించడం మొదలగు పనుల ఈకార్పొరేషన్ చేపట్టుతుంది.

సోనీలోయల్లోని నీటిసంపద

న్యూఢిల్లీ, ఆగస్టు 24

గృహోపయోగానికు పరిశ్రమ అవసరాలకుగల నీటి అవసరాలు పూర్తిచేయడానికి తోడ్పడేందుకు సోనీలోయలో అధికంగా నీటివనరుల పరిశీలన చేపట్టబడుతుందని నేడు లోకసభలో ఆరోగ్యశాఖ ఉపమంత్రి జాతి. ఎస్. రాజు తెలిపారు.

జాతీయ సంపదల సర్వేలో ఒక భాగంగా ఈపరిశీలన చేపట్టబడుతుంది.

నెల్లికుదురు సర్కిల్ బ్లాకులు

పంచాయత్ సమితులుగా రూపొందించాలని అభ్యర్థన

వరంగల్, ఆగస్టు 24

1962 అక్టోబర్ 2వ తేదీనుండి నెల్లికుదురు సర్కిల్ పూర్వపు వరంగల్ జిల్లాను పంచాయత్ సమితులుగా ఏర్పరచవలసినదని రాష్ట్ర ప్రభుత్వాన్ని వరంగల్ జిల్లా పరిషత్తు ఈ నెల 22వ జరిగిన సమావేశంలో కోరింది. ఈ పరిషత్తు చేరియాలను పూర్వ విస్తరణ జిల్లాను మంజూరు చేయమని అభ్యర్థించింది గూడా.

ఖమ్మంజిల్లాలో రాష్ట్ర అభివృద్ధి రుణ సేకరణ

ఖమ్మం, ఆగస్టు 24

1974 సంవత్సరంలో తిరిగి యివ్వజేరేరాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధికు చాలినికి ఖమ్మంజిల్లాలో సేకరింపబడవలసినది. 10 లక్షల కోటాను పూర్తి చేయుటకు కృషి జరుగుతున్నది.

భీమాసంస్థ నుండి ఆంధ్రప్రదేశ్‌కు 20 లక్షలు

హైదరాబాద్, ఆగస్టు 24

జీవితభీమా సంస్థ ఆంధ్రప్రదేశ్‌కు భూమి స్వాధీనం అభివృద్ధి స్కీంక్రింద రూ. 20 లక్షల మొత్తాన్ని కేటాయించింది.

తృతీయ పంచవర్ష ప్రణాళికకు చెందిన మిగిలిన కాలములో భూమి స్వాధీనము, అభివృద్ధి స్కీం అమలుకు జీవితభీమా సంస్థకల్ల అభిశేష 16కోట్ల 59 లక్షల రూపాయలు వినియోగించుట జరుగుతుందని యీ సభకానికి సంబంధించిన నివేదిక ప్రణాళికా సభ కాలము కేంద్రప్రభుత్వ గృహనిర్మాణశాఖామంత్రి రూపొందించి ఉన్నారు. ప్రభుత్వం విశాలంగా యిచ్చే రూ. 9 కోట్ల 50 లక్షల మొత్తంతోపాటు రూ. 26 లక్షల మొత్తాన్ని పర్వతమాల ప్రణాళిక కాలములో అభివృద్ధి పథకాలు అమలు పరచుటకు రాష్ట్రానికు కేటాయించబడగలదని తెలుస్తున్నది.

జీవితభీమా సంస్థలో చేసుకొన్న యేర్పాట్ల ప్రకారం 1962-63 లో రాష్ట్రానికు కేంద్ర మంత్రాంగశాఖ రూ. 4 33 కోట్లు కేటాయించింది.

అస్సాంలో సహాయతా చర్యలకు సైనికుల తోడ్పాటు

గౌహతి పట్టణంలోకి బ్రహ్మపుత్ర నీరు ప్రవేశం

గౌహతి, ఆగస్టు 24

అస్సాం బిహార్ రాష్ట్రాలలో వరదలవల్ల పలుప్రాంతాలు జలమయమై తీవ్రమైనసన్నివేశం కల్గుతున్నది. అస్సాం రాజధాని గౌహతిలో బ్రహ్మపుత్రనీరు ప్రవేశించింది. ఈ రాష్ట్రంలో ఆరు జిల్లాలందు వరదలవల్ల రోడ్లకు గండ్లుపడి రాకపోకల సంబంధాలకు అంతరాయం కల్గుతున్నది.

అస్సాంశాసనసభలోని వరద దెబ్బతిన్న ప్రాంతాలందు సహాయక పనులలో పౌర అధికారులకు సైనికదళాలు గూడా తోడ్పడుతున్నాయి. తగినన్ని బోట్లు లేనందువల్ల వరదలలో చిక్కుకున్న వేలాదిప్రజల మరణిత ప్రాంతాలకు చేర్చడం అటి అసాధ్యమవుతున్నదని అధికారులు తెలిపారు. గత 24గంటలలో బ్రహ్మపుత్రానది గౌహతివద్ద మరో మూడంగుళాలు పెరిగింది. అనగా ప్రమాదస్థాయికి పదునొక్కర అడుగులకుమించి పదినిటిమట్టం ఉన్నదన్నమాట. ఈ నదినీరు మూడుమరి ప్రాంతంలోనికి గౌహతి పట్టణపు ప్రధానవీధులలోకి వచ్చాయి.

కాచార్‌లో వరదనీటిలో ఒకేట్ల [illegible] పోయాయట. ఇప్పుడు బ్రహ్మపుత్ర నీటిమట్టం క్రమంగా తెలుసుకున్నది. అన్ని రాకపోకల సంబంధాల క్రింద చేస్తున్నది. పశోయశాసనసభలో ఇంకా ఎక్కువ తోడ్పాటు కావాలని [illegible]

ప్రధాని శ్రీ నెహ్రూను ముఖ్యమంత్రి చాలిహా నేడు కోరాడు. వరదలవల్ల ఆరు జిల్లాలలోరోడ్లు దెబ్బతిన్నాయి. రోడ్లకు గండ్లు పడటంవల్ల సహాయక పనులకు ప్రతిబంధకం ఏర్పడుతున్నది.

రాష్ట్ర ప్రభుత్వం వరదలలోచిక్కుకున్న వారికై విమానాల ద్వారా ఆహార పదార్థాల పడవేయడానికి నిర్ణయించుకున్నది.

లోర్‌యూర్ విమానాశ్రయంలో గూడా వరద నీరు ప్రవేశించింది. ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ గౌహతినుండి మరియు గౌహతి నుండి పంపబడే అన్ని సర్వీసుల రద్దు చేసింది. అస్సాం ప్లేయింగ్ క్లబ్ హాంగర్ ఒక అడుగు లోతు నీటిలోను స్టాఫ్ క్వార్టర్లు అర అడుగు నీటిలోను ఉన్నాయి. లోర్‌యూర్ విమానాశ్రయం చుట్టుపట్ల గ్రామాలు గూడా జలమయమైనాయి. గౌహతి నుండి దిబ్రూగార్, తేజ్‌పూర్, గోలాఘాట్‌కు బస్ సర్వీస్ మూడురోజుల నుండి రద్దు చేయబడింది.

ఉపరదనల్ల లక్నింపూర్ జిల్లాలో 9 మంది, శామరూప్ జిల్లాలో 5 గురు [illegible] చనిపోయారని తలతలడుతున్నది.

బిహార్ రాష్ట్రంలో వరదలు

బిహార్ రాష్ట్రంలో కాగ్మతి కాకి కామ్లా కోసీదుం వరదలు మాంఘీర్ జిల్లాలోనిలా కాలి, పాట్నాజిల్లాపూర్తిగా కాదమ్, భాగల్పూర్‌లో ప్రభావ భాగాల జలమయంచేశాయి. ఇటువాపస్లయిస్ గేట్ వద్ద కాగ్మతి నది గట్లను దాటి ప్రవహిస్తున్నది. శేరుపరాయి వద్ద డివిజన్‌లో పారిపోరవద్ద గండక్ నది భూమిని తోస్తున్నది. ఇప్పుడు పరిస్థితి తీవ్రంగాఉన్నది.

గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు

హైదరాబాద్, ఆగస్టు 24

ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా రాయలసీమ ఆంధ్ర ప్రాంతాలలోగల జిల్లాకులలో 210 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు ఏర్పరచబడినవి: మూడవ పథకాలకాలంలో వీని సంఖ్య 440 కి పెంచబడుతుంది.

ఈ కేంద్రాలు వైద్య సేవలతోపాటు రోగ నిరోధ మరియు గ్రామ పారిశుద్ధ్యం గూర్చి ప్రచారం చేస్తాయి. ఈ ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు ఉపయోగకరంగాఉండటంవల్ల వీని కార్యక్రమాలతో జనాభా విశేషంగా సహకరిస్తున్నది.

ఒక్కో ఆరోగ్య కేంద్రం క్రింద 60 నుండి 70 వేల ప్రజలుగల ప్రాంతం ఉంటుంది. మన రాష్ట్రంలో ఎనమిది వైద్య కళాశాలలు ఇతర వైద్య శాస్త్ర డిప్లొమా కోర్సులు ఉన్నాయి; కాబట్టి ఈ ప్రజాకాంక్షవరకు గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకై శిక్షణ పొందిన సిబ్బంది కొరత ఉండబోదు.

అల్పసంఖ్యాక భాషా వర్గాలకు రక్షణలు

సంతృప్తికరంగా అమలు జరుగుతున్నాయని శ్రీలాల్ బహదూర్ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 24

అల్ప సంఖ్యాక భాషా వర్గాలకు కల్పించిన రక్షణలు చెప్పుకోతగినంత సంతృప్తికరంగా అమలు జరుగుతున్నాయని కేంద్ర హోమ్ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యీరాత్రి లోకసభలో ప్రకటించారు.

కాగా, ఉద్యోగాలు మొదలైన వాటి విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం, జాతీయ సమైక్యతా సాధన సంఘాలు చేసిన విధాన్నులను అమలు జరపడానికి రాష్ట్రాలు ప్రధాన కార్యదర్శులు ప్రత్యేక అధికారులను నియమించాయని కూడ ఆయన తెలియచేశారు.

అల్ప సంఖ్యాక భాషా వర్గాల కమిషనర్ సమర్పించిన రెండవ, మూడవ నివేదికలపై చర్యను ముగించుచున్నా శ్రీ లాల్ బహదూర్ పై విషయాలను తెలియచేశారు. అన్ని రాష్ట్రాలలోనూ అల్ప సంఖ్యాక భాషా వర్గాల రక్షణల విషయం రాష్ట్ర ముఖ్యమంత్రులే చేపట్టారని, ప్రధాన కార్యదర్శులు వారికి సాయపడుతున్నారని, ఆ కార్యక్రమం మూడు దశలలో సుండల, రాష్ట్ర జిల్లా స్థాయిలలో అమలుజరుగుతున్నదని కూడ ఆయన చెప్పారు.

అల్ప సంఖ్యాక భాషా వర్గాల వారికి రక్షణలను అమలుజరపడంలో రాష్ట్రాలు యింకతవరకు ముందుకు పోవాల్సిగా వివరిస్తున్నట్లు కమిషనరు తమకు తెలియచేశారన్నారు. కొన్ని రోజుల ఆ వర్గాలవారికి సరైన ప్రాతినిధ్యాలు కల్పించకపోతే పరిణామములు తీవ్రమైన జాప్యమే కారణమన్నారు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి.

ప్రాథమిక విద్య

అన్ని రాష్ట్రాలలోనూ ప్రాథమిక విద్య యిప్పుడు మాతృ భాషలో బోధించబడుతున్నదని, సెకండరీ విద్యా స్థాయిలోకూడ అల్పసంఖ్యాక భాషా వర్గాల మాతృ భాషలకు ప్రాధాన్యం యివ్వబడుతున్నదని, అఖిలభారత సర్వీసు ఉద్యోగాల విషయంలో మూడో 50 నుండి అయిదు నుండి నియమించబడుతున్నారని హోం మంత్రి తెల్పారు.

ఈ రక్షణల నిర్వహణ బాధ్యతను రాష్ట్రాలు స్వీకరించాలన్న మాటను గురించి ప్రస్తావించి, రాష్ట్రాలే వాటిని అమలు జరుపవలసి వున్నదని, అదివారికి శేలిక పని అని, కేంద్రం నిర్వహిస్తే ప్రజలకి ఇబ్బంది కల్గుతున్నదనే భావం కలుగుతుందన్నారు.

ప్రజాస్వామిక విధానం నిజానంగా అమలుజరిగేదని, ప్రజలు సహకారం లోల్పొనాదని, అదే నిర్దుష్టమైన కచ్చితమైన విధానమని, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జాతీయ స్థాయి కమిషనరు ప్రజలుకావు యివ్వరాదనికూడ ఆయన చెప్పారు.

సెప్టెంబర్ 8 న శ్రీ నెహ్రూ లండన్ ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 24

కామన్ వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనవలసికై సెప్టెంబర్ 8 వ తేదీన ప్రధాని నెహ్రూ అర్థిక మంత్రి మురార్జీదేశాయి లండన్‌కు బయలు దేరుతున్నారు. సెప్టెంబర్ 10వ తేదీన కామన్ వెల్త్ ప్రధానుల సభ ప్రారంభమవుతుంది. శ్రీ నెహ్రూ ఈ సమావేశం తర్వాత స్విట్జర్, నైజీరియా దేశాలను సందర్శిస్తారు.

గుంటూరు పట్టణానికి మాస్టర్ ప్లాను

హైదరాబాద్, ఆగస్టు 24

ఇరువది సంవత్సరాల కాలంలో రు. 20 కోట్ల వ్యయంతో గుంటూరు పట్టణ సర్వతోముఖాభివృద్ధికై ఒక మాస్టర్ ప్లానును సిద్ధంచేసి గుంటూరు మున్సిపాలిటీ రాష్ట్ర ప్రభుత్వానికి అందచేసింది.

మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ వి. సూర్యనారాయణరావు ఈ సమగ్ర పత్రికా ప్రతినిధులకు ఈ సమాచారాన్ని అందచేశారు.

ఆసియా క్రీడల విశేషాలు

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో రిలే

హైదరాబాదు, ఆగస్టు 24

జకార్తాలోజరిగే ఆసియా క్రీడల ప్రత్యక్ష సమీక్షలను ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ఢిల్లీ నుంచి ప్రతిరోజూ రిలేచేస్తుంది. ఈ సమీక్ష నేటినుండి ఆగస్టు 27 వరకూ, 31 నుండి 31వరకూ, సెప్టెంబర్ 1 నుండి 3 వరకూ రాత్రి 8.30 గంటలకూ, ఆగస్టు 28, 29 సెప్టెంబర్ 4 రాత్రి 8.40 గంటలకూ రిలే అవుతాయి ఆగస్టు 30, సెప్టెంబర్ 1 తేదీలలో జరిగే హైదరాబాదు 4, 3 కేంద్రాల నుంచి, మిగిలిన రోజులలో హైదరాబాదు "ఎ" కేంద్రంనుంచి వినవచ్చును.

ఆసియా ఆటల పోటీలు ప్రారంభం

జకార్తా, ఆగస్టు 24

బాణాలు ఎక్కుపెడుతూ క్రీడాకారులు ఆసియా ఆటల పోటీలకు ఇక్కడి సెనాయన్ స్టేడియంలోఇంతో స్టేడియం అధ్యక్షులు డాక్టర్ సుకర్నో ప్రారంభోత్సవం చేశారు. ఈ ఆటల పోటీలలో పదహారు ఆసియా దేశాల క్రీడాకారులుఅరవైఒక్కు 19 పందలు పాల్గొంటున్నారు.

పశ్చిమజావాలోనిబాండుంగ నగరానికి సమీపాన ఉన్న ఆసియాఆటల క్రీడా స్టేడియంలోకెక్కి పతాకాన్ని ఎగరేశారు.

కావలెను

లారీ డ్రైవర్లు రామగుండమువద్ద పని చేయుటకు మంచి అనుభవము, లైసెన్సు కలిగి యుండవలెను. దుర్గారాం ప్రసాద్, 6-1-69/2/1 సైఫాబాద్ హైదరాబాదుకుగాని, దుర్గారాం ప్రసాద్, గోదావరిఖని, రామగుండమునకు గాని దరఖాస్తులు పంపవలెను.

ఆలిండియా రేడియో హైదరాబాద్

హైదరాబాద్, పబ్లిక్ సెక్టర్ ట్రాన్స్‌మిటింగ్ సైటుకోసం 50 ఎకరముల భూమిలో పెరిగిన పచ్చిగడ్డి కొనుటకు 18-9-1962 సా॥ 3-0 గం॥ వరకు రు. 50/- ధరావతు పైకముతో టెండరులు కోరబడుచున్నవి. ఇతర వివరములు: సైటు డైరెక్టర్, ఆలిండియా రేడియో, హైదరాబాద్ లేక ఇంజనీయర్ ఆలిండియా రేడియో ట్రాన్స్‌మిటర్ బిల్డింగ్ పబ్లిక్ సెక్టర్: హైదరాబాద్ సంప్రదించవచ్చును.

DA. 658 (6) 1/62

హరాజ్

సుల్తాన్‌బజార్ రాంకోట మాజీ మంత్రి శ్రీ ఎల్లోజెగు ఇంటి ఎదురుగా ఓపక్కా బంగ్లా 4-2-812 నుండి 815 నెంబర్ గలది. 1962 ఆగస్టు 26 వ తేది ఆదివారము ఉ॥ 10 గంటలకు ఫైనల్ హరాజు చేయబడును. స్కూళ్ళు, ప్రభుత్వ కార్యాలయాలు సమీపమున ఉన్నవి. నల్లా, లైటు సౌకర్యాలు గలవి. తప్పక దయచేయండి.

ఆంధ్రజనత పబ్లిక్ అండ్ గవర్నమెంటు అడ్వటైజర్స్
సుల్తాన్‌బజార్ జడ్చర్ల రోడ్
4-2-92 హైదరాబాద్.

మీ సేవింగ్స్ బ్యాంక్ కాతాలమీద సాలుకు 3% చక్రవడ్డీని సంపాదించండి

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

అడ్డు ఖర్చులు మీకు సాలుకు 100 చెక్కులు లభించును. ముందుగా తెలుపనక్కర్లేకుండా ఎప్పుడైనా, ఎంత. మొత్తమునైనా మీరు తీసుకొనవచ్చును.

అద్భుత మీకు సాలుకు 100 చెక్కులు

B/C/187 14

శుభకృత్ సం॥ శ్రావణ శు॥ పంచమి రా॥ 2-38 ఆర్ద్రా రా॥ 1-8 ఉ॥ 8-48 మొ॥ 10-38 వరకు (శాలివాహన శకము: 8-6-1884) 25-8-1962 శనివారము

"కృత మిది యకృతం విది యిది కృతాకృతం బనుచు పరుఁడు కిం కర్తవ్య త్వతిరో హితాత్మహిత సంస్మృతి యైనఁ గృతాంతుఁ డతనిఁ జేర్చుఁదనపురిన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

25 ఆగస్టు 1962

శని వారము

భారతకమ్యూనిస్టుల ప్రసంగాలు-తీర్మానాలు

—[0]—

హైదరాబాద్ నగరములో నాలుగయిదు రోజులు రహస్య సమాలోచనలు జరిపిన భారత కమ్యూనిస్టులు తిరిగి యెప్పటివలెనె పోస్యాస్పదమైన తీర్మానాలను చేసినట్లు కామరేడులు పత్రికా ప్రతినిధులకు అందించిన విషయాలను బట్టి తెలియుచున్నది. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి, కార్యవర్గ సమావేశాలలో పోరాడి శక్తులకు, రష్యా శిష్యులకు మధ్య చర్చలలో ప్రతి అంశముమీద అభిప్రాయ భేదాలు కారస్థాయిని అందుకొన్నట్లు వారు కావించిన తీర్మానాలవలన స్పష్టమగుచున్నది. రెండు వర్గాల మధ్య యేర్పడివచ్చిన చీలికలను, అగాధాన్ని కప్పిపుచ్చుటకు జరిగిన ప్రయత్నాలు విఫలమయినట్లుకావించబడుచున్నది. తీర్మానాలను చేయుటలో రెండు వర్గాలను సంతృప్తి పరచుటకు పూనుకొనుటవలన అవి అసమగ్రంగా, అస్పష్టంగా, కృత్రిమముగా రూపొందినవి. పిల్లి పాలు తాగినట్లు కమ్యూనిస్టులకు తాము వేసే తప్పటడుగులను, దేశద్రోహ విధానాలను ప్రజలు గ్రహించలేరని గట్టి నమ్మకము.

ఈ నమ్మకమే లేకపోయినచో శ్రీ జవహర్లాల్ విధానాలను బలపర్చుతున్నామని కమ్యూనిస్టులు యేవిధముగా అనగలరు? శ్రీ జవహర్లాల్‌కు కాంగ్రెసు సంస్థకు మధ్య అభిప్రాయ భేదాలున్నట్లు చిత్రించుటకు భారతకామరేడులు పన్నిన కుతంత్రము భారత ప్రజలను మోసపుచ్చలేదు. భారత భూభాగముపై కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదముతో, సామ్రాజ్యకాంక్షతో దురాక్రమణ కావించినది. పన్నెండువేల అయిదువందల చదరపు మైళ్ళ భారత భూభాగాన్ని లఢక్‌లో చైనా కమ్యూనిస్టులు బాలుగు సంవత్సరాలక్రిందటనే మోసము చేసి కబళించి యున్నారు. ఈ విషయాన్ని భారత ప్రభుత్వము, ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ, రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్, దేశ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పదే పదే తమ ప్రకటనలలో తెలిపియున్నారు. కాంగ్రెసు సంస్థ కమ్యూనిస్టు చైనా విశ్వాస ఘాతుకమైన దురాక్రమణను ఖండించినది. కాంగ్రెసు విధానాలకు అనుగుణముగ ప్రభుత్వ విధానాలను రూపొందించిన శ్రీ జవహర్లాల్ కమ్యూనిస్టు చైనా దురాక్రమణను, కమ్యూనిస్టుచైనా విస్తరణ తత్వాన్ని చాలా తీవ్రముగా ఖండించినారు. కమ్యూనిస్టు చైనా కువ భూభాగముమండి దురాక్రమణను ఖాళీచేయనంత వరకు సంప్రదింపులు సాధ్యము కావని విన్నగాక మొన్ననే రాజ్యసభలో శ్రీ నెహ్రూ ఉద్ఘాటించియున్నారు. కమ్యూనిస్టు చైనా దురాక్రమణ జరిపిన విషయాన్ని సంశయించుచున్న భారత కమ్యూనిస్టులు శ్రీ నెహ్రూ విధానాలను బలపరచుచున్నటుల ప్రకటించుట నూటికి నూర్రుపాళ్ళు బూటకము; ఇది ప్రజలను మోసముచేయుటకు పన్నిన కపట వ్యూహము మాత్రమే. భారత కమ్యూనిస్టు పార్టీలోని పెకింగ్ భక్తులు కమ్యూనిస్టు చైనా దురాక్రమణను ఖండించే యెట్టి తీర్మానాన్నీ కూడ ఆమోదించరు. ఈ విషయములో యేడోవాడ అభిప్రాయాన్ని యిప్పటికైనను కమ్యూనిస్టు పార్టీ ప్రకటించకుంటే భారత ప్రజలలో పరువు దక్కదు. అందువలన భారత కామరేడులు ఒక యెత్తువేసి నెహ్రూ విధానాలను బలపర్చుచున్నామని జూపరించినారు. కాని యీ యెత్తు ఆదిలోనే అడుగుంటిపోయినది.

మనదేశ పౌర్వభౌమాధికారము, స్వాతంత్ర్యము వంటి ప్రధానమైన సమస్యల యెడ భారత కమ్యూనిస్టుపార్టీ తటస్థ విధానాన్ని అవలంబించుట మిక్కిలి తీవ్రమైన, ప్రమాదకరమైన విషయము. మనదేశ సరిహద్దులను, సమగ్రతను కాంక్షించుట దేశద్రోహము తప్ప వేరుకాదు. దేశద్రోహానికి తలపెట్టిన వారిపై ప్రభుత్వము తగిన చర్యలను సత్వరముగా తీసికొనవలసియుండును. దేశములోని సంతమాంగదళాన్ని, విదేశీ ఏజంట్లను వెంటనే అణచిపెట్టకపోయినచో విషమ పరిస్థితులలో వీరు దేశ స్వాతంత్ర్యానికి ప్రమాదకరముగ పరిణమిల్లగలరు. కమ్యూనిస్టు చైనా దురాక్రమణ జాతీయ సమస్య; ఈ విషయములో భారత కమ్యూనిస్టులు తప్ప దేశములోని అన్ని పక్షాలు శ్రీ నెహ్రూ జాతీయ విధానాన్ని బలపరచుచున్నవి. హైదరాబాదులో జరిగిన సమావేశాల ఫలితముగా మరొకసారి భారత కామరేడుల విదేశీ అభిమానము నగ్నముగా బయటపడినది. కలకత్తానుండి బెంగాలీ భాషలో ప్రకటితమగు కమ్యూనిస్టు పార్టీ పత్రికయొక్క ప్రచురించిన కార్టూన్ కమ్యూనిస్టులలో హృదయ పరివర్తనము రాలేదని చెప్పుటకు మరొక నిదర్శనము. మొత్తముమీద దేశద్రోహకరమైన విధానాలను భారత ప్రభుత్వము యెంతమాత్రము సహించకూడదని వీరు గుర్తించవలసియుండును.

డిగాల్ హత్యకు మరో విఫల యత్నం

కారుపై తుపాకి కాల్పులు: గత ఏడాదిగా ఇది నాల్గో కుట్ర

ప్యారిస్, ఆగస్టు 24

ప్యారిస్ నగరంపెలుపల ప్రెసిడెంట్ డిగాల్ కారులో పోతుండగా ఇరువైపులనుండిసబ్ మెషిన్ తుపాకులతో కాల్పులు జరిగాయిగాని ఆయన ప్రాణాపాయంనుండి తప్పించుకోగలిగాడు. గత 12 వెలలో డిగాల్‌ను చంపాలని జరిగిన కుట్రలలో ఇది నాల్గోది.

కారులో డిగాల్‌తోపాటు ఆయన పత్ని, అల్లుడు మాత్రమున్నారు. డిగాల్‌ను హత్య చేయడానికి మొన్న యీప్రయత్నం జరిగింది. మెషిన్ గన్ కాల్పులవల్ల డిగాల్ కారు టైర్లకు తూట్లుపడ్డాయి కారుపడక అగిపోయినందున ఆయన దిగి మరో కారులో ఎక్కించి పంపించారు.

ప్యారిస్‌కు మూడుమైళ్ళ దూరాన గల ఒకపట్టణంవద్ద మూడు కార్లలో ఇద్దరుచొప్పున డిగాల్ కారును వెంబడించారని కాల్పులు జరిపారని చూసిన వ్యక్తి ఒకడు తెలిపాడు. మొదట కాల్పులు డిగాల్ కారుకు 500 గజాల దూరంనుండి రెండోసారి కాల్పులు 50 గజాల దూరంనుండి జరిగాయట. డిగాల్ కారుతో పాటు వెళ్ళుతున్న మోటార్ సైకిల్ పోలీసుకు తుక్కుతోనిని దూసుకుపోతూ రెండు బుల్లెట్లు తగిలాయట. ఆయన బాడ్యూలాన్ని పేరేరింపారు. మొన్న రాత్రి రాత్రి పోలీసు ఉన్నతాధికారులు అత్యవసర సమావేశం ఒక గంటసేపు జరిగింది కూడా. తరువాత చేతియన్నపోలీసు మంత్రి రోజర్ ఫ్రాంచిప్రభాని బార్డర్ పోలీసులను కలిసి తర్పులు జరిపాడు.

కార్లలో కనిపించ పడి మంచైనా యీకాల్పులుపాగిస్తూ డిగాల్ కారు వెంటపడి ఉపయోగించి కొందరు కాలి పడుగుపు కూడా కారును వెంబడించి కాల్పులు జరిపినట్లు కొందరరుగుపాన్నారని రోజర్ ఫ్రాంచి తెలిపాడు.

దురాక్రమణ కైగా గాలింపు సాగుతున్నది.

బాదేవల్లిలో నూతన సైన్స్ కాలేజీ స్థాపనకు సన్నాహాలు

హైదరాబాద్, ఆగస్టు 24

మహబూబునగర్ జిల్లా బాదేపల్లి గ్రామములో ఇటీవల కళాశాల సంస్థను స్థాపించారు. అక్కడ ఒక సైన్సుకళాశాల నెలకొల్పాలనుకుంటున్నారు. ఆ గ్రామ ప్రజల మంచి విరాళాలు సేకరిస్తున్నారు. బాదేపల్లి మహబూబునగరానికి 10 మైళ్ళ దూరములో వుంది. జిల్లాపరిషత్ పాఠశాలలు:- 1962-63వ సంవత్సరములో మహబూబునగరం జిల్లా పరిషత్ 12 మాధ్యమిక పాఠశాలలను ఉన్నతపాఠశాలలుగా పైస్థాయికి పెంచింది.

పరిషత్తుకు కొండవ 21 పాఠశాలలలో అరవ తరగతి తెరిచారు. అంతేగాక 40 ఉన్నతపాఠశాలలలో పై తరగతులను కూడా ప్రారంభించారు.

పతిత స్త్రీ జనోద్ధరణ సంస్థ

మహబూబునగరంలో గత సెప్టెంబరు నుంచి రాష్ట్ర పతిత స్త్రీ జనోద్ధరణ సంస్థ పనిచేయ కారంభించింది. తెలంగాణా ప్రాంతానికి మూడవ సంచార సంస్థ ప్రధానకేంద్రం ఇది. వితంతువులూ, పరిత్యజింపబడిన భార్యలూ, దిక్కులేనివారికి విద్య, శిక్షణసౌకర్యాలు కల్పించడం ద్వారా తరువాత వారు శ్రమసాధారణం చూచుకోవానికి వీలుగా సహాయ పడడానికి ఇదీ ఉద్దేశించబడింది.

ఇలాంటివారిని ఈ సంస్థలో కనీసం మూడు సంవత్సరాలు వుంచుకుంటారు. శిక్షణ కాలంలో వారందరూ స్వేచ్ఛాంగా కలిసిమెలిసి వుంటారు. ప్రస్తుతం యీ సంస్థలో క్లుప్తీకరించిన విద్యాక్రమంలో శిక్షణ ఇస్తున్నారు. తరువాత శిక్షణలో పురోగతిసాధించినవారికి ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తారు. ఈ సంస్థ ఆరుబయటగా నెలకొల్పుతారు. విద్యలోపాటు దర్జీపని, అల్లికపని పనులలో కూడా ఇక్కడ శిక్షణఇస్తారు. ఈ వృత్తి పనులలో ప్రత్యేకశ్రద్ధ చూపినవారిని ప్రభుత్వ పరీక్షలకు పంపుతారు. పరీక్షలో ఉత్తీర్ణులయినవారిని తిరిగి ప్రజాశిక్షణ కేంద్ర ప్రారంభించబడే దర్జీపని కేంద్రాలలో శిక్షణ ఇచ్చేబాధ్యతగా చేర్చుకుంటారు. ఈ సంస్థలో చేర్చుకున్న వారికి మూడవ తరగతి వరకు విద్యాబోధన చేస్తారు.

మూడుసంవత్సరాల శిక్షణకాలంలోనూ యీ సంస్థలో చేర్చుకున్న ప్రతిక్రీడా లోపలనే పాఠ్యాలను, ఇతరపదుపాయాలను ఉచితంగా కల్పిస్తారు.

ఈ సంస్థలో 75 మందిని చేర్చుటకు కానికి అనుమతించబడింది. కాగా ప్రస్తుతం 36 మందిని దీనిలో చేర్చుకున్నారు.

విశాఖలోని ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ

ఉత్పత్తి కార్యక్రమం 1964 అక్టోబరుకు పారంభమయ్యే సూచన

హైదరాబాదు, ఆగస్టు 24

1964 అక్టోబరుకు విశాఖపట్నంలోని ఫెర్టిలైజర్ల ఫ్యాక్టరీలో ఫెర్టిలైజర్లు ఉత్పత్తి కాగలవని అధికార వర్గాలు విన్నట్టుకడికి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది. అమెరికాలోని ఇంటర్నేషనల్ మినరల్స్ సంస్థ సహకారముతో ప్యారీ కంపెనీ యీఫ్యాక్టరీని విశాఖపట్నంలో నెలకొల్పుతున్నది. ఈఫ్యాక్టరీకి అవసరమైన స్థలము సేకరించబడుతున్నది. ఈ సంస్థకు కావలసిన యంత్ర పరికరాలకు ఆర్డరుయివ్వటము జరిగింది. కొత్తగూడెంలో నిర్మించతలచినఒక ఫెర్టిలైజర్సు ఫ్యాక్టరీ విషయం యిటీవల కార్యరూపం కాలేదని తెలిసి సంబంధించిన ప్రాథమిక చర్యలుకూడ పూర్తి కాలేదని తెలుస్తున్నది.

ఇండియాకు అమెరికన్ ప్రత్తి

తొలికిలా బొంబాయి రేవుకు రాక

బొంబాయి, ఆగస్టు 24

పి. ఎల్. 480 ఒప్పందం క్రింద అమెరికా భారతదేశానికి పంపే పొడుగు పింజ ప్రత్తి కాలూపు మొదటిసారి 5,355 టేళ్ళు గత పోరు వారంనాడు ఉత్తరాన కరాచీ నుంచి ఇక్కడ దిగుమతి అయినవి.

కర్తవ్యపర పత్రికలరంగంలో భారతశక్తియనుకానికి, తద్వారా పత్రికారంగములో యిప్పుడున్న ఉత్పత్తి స్థాయిని సంతృప్తికరంగా నిలబెట్టటానికి 8,000 టేళ్ళ పొడుగు పింజ ప్రత్తిని సంపాదించడానికి అమెరికా ఒప్పుకుంది. ఈ పి ఎల్. 480 ఒప్పందం మే 17వ తారీఖింది ఈ ప్రత్తి విలువ 18,00,40,000 రూపాయలు. ఈ ప్రత్తి దూపాయలకు పరపరా చేయబడుతుంది.

పి. ఎల్. 480 ఒప్పందాల ప్రకారం అమెరికా భారతదేశానికి 14,70,000 టేళ్ళ ప్రత్తిని పంపనుంది.

ఆంధ్రప్రదేశ్ సమాచార కేంద్రం

ఢిల్లీలో త్వరలో సూచన

హైదరాబాదు, ఆగస్టు 24

ఆంధ్రప్రదేశ్‌లో అనుకూలంగా జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వాటి ఫలితాలను గురించి తెలుసుకొనవలసిన పార్లమెంటు సభ్యులకు తదితరులకు వీలుగా వుండేందుకు ఒక సమాచార కేంద్రాన్ని ఢిల్లీలో యేర్పాటుచేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని రాష్ట్ర సమాచార న్యాయశాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మొన్న యిక్కడ చెప్పిందారు.

మొన్న యిక్కడ ఎ.ఎస్.ఎస్. పీఠభరిలో జరిగిన సమావేశాలు పూర్తయిన తరువాత విలేకరులతో మాట్లాడుతూ యీప్రతిపాదన రాష్ట్రప్రభుత్వ పరిశీలనలో వున్నదని తెలిపారు. ఈ సమాచార కేంద్రాన్ని ఇటీవల సందర్శించిన వారి నిర్వహణ వ్యవహారాలను గమనించటం జరిగిందన్నారు.

రాష్ట్రసమాచార పౌరసంబంధాల శాఖ అధ్యక్షుడు ఢిల్లీలో రాష్ట్ర సమాచార కేంద్రం యేర్పాటు చేయబడుతుందని రాష్ట్రమంత్రి శ్రీ పి.వి. నర్సింహారావు చెప్పారు.

భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు

హైదరాబాదు, ఆగస్టు 24

గుర్తింపబడిన కళాశాలలలో మెట్రిక్యులేషన్ పై చదువులు చదివే విద్యార్థులకు; పెద్యూబ్లు జాతులు, పెద్యుబడిన కులాల అభ్యర్థులకు హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు భారతప్రభుత్వ స్కాలర్‌షిప్పులు నిస్తారు. ఇవి వీటిని భారత ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనల ప్రకారమే ఇస్తారు. పెద్యూబ్లు జాతులు, పెద్యూబ్లు తెగల అభ్యర్థులు హైస్కూల్ సర్టిఫికెట్ పరీక్షలలో ఉత్తీర్ణులై ఉన్నత విద్య ఇతర కోర్సులలో చేరేటటువంటి పైన తెలిపిన అభ్యర్థులుకూడా ఈ స్కాలర్‌షిప్పులు పొందేవారికి అర్హులవుతారు. వారు భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్పుల దరఖాస్తు ఫారాలను ఆయా కళాశాలలనుంచిపొంది వాటిని తాము శిక్షణ పొందుతున్న సంస్థల అధికారులద్వారా ప్రతిరోజూ డైరెక్టరు సాంఘిక సంక్షేమ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ 8-5-116, నారాయణగూడ, హైదరాబాదుకు పంపాలి.

రేడియో హిందీ అవగాహన స్థాయి

ఆలిండియా రేడియో వారిదే శ్రోతలఅభిప్రాయ సేకరణకృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 24

హిందీ వార్తా ప్రసారాల అవగాహన స్థాయిని గురించి శ్రోతల అభిప్రాయాలను సేకరించడానికి ఆలిండియా రేడియోవారు కృషి ప్రారంభించినట్లు రాజ్యసభలో కేంద్ర సమాచార ప్రసారమంత్రి డా॥ వి. గోపాలరెడ్డి తెలియజేశారు. ఈ అభిప్రాయ సేకరణ అన్నిరాష్ట్రాల రాజధానుల్లో కొన్నిజిల్లా పట్టణాల్లో సాగుతుందట.

ఈ అభిప్రాయ సేకరణలో గ్రామపంచాయతులు తదితర వర్గాల శ్రోతలను కూడా ఆలిండియా రేడియో దృష్టిలో ఉంచుకోగలదని ఆయన చెప్పారు.

.....

అన్ని ఆస్పత్రుల్లో కాన్సర్ చికిత్సా సౌకర్యాలు

లోకసభలో శ్రీ డి.ఎస్. రాజు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 24

దేశంలోని అన్ని పెద్దఆసుపత్రుల్లోనూ పుట్టబురుపు వ్యాధి చికిత్సకు సౌకర్యాలు కల్పించబడ్డాయనీ వాటిని విస్తరిస్తున్నారనీ నేడు లోకసభలో కేంద్ర వైద్యశాఖ డిప్యూటీ మంత్రి కర్నల్ డి.ఎస్. రాజు చెప్పారు.

పొగ త్రాగేవారిలో ఈ కాన్సర్ వ్యాధి ఎక్కువగా ఉన్నదనీ కాన్సర్ పొగాకువల్ల రాదనీ సిగరెట్ కాగితం వల్ల వస్తుందనీ ఒక విదేశీ పరిశోధనవల్ల తేలిన అంశంపై భారత ప్రభుత్వమే మీ విచారణ జరిపించ లేదనికూడా శ్రీ రాజు తెలిపారు.

త్రిపురా సరిహద్దుల్లో సైనికుల గస్తీ

పాకిస్థానీయులు ఎల్లప్పుడు అతిక్రమించకుండా తీసుకుంటున్న చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 24

ఇటీవలగా పాకిస్థానీయులు భారత భూభాగంలోకి పన్నిన కుట్రలు ఉల్లంఘనలు జరిగిన నేపథ్యంలో త్రిపురా సరిహద్దుల్లో క్రమ్రత్తగా సైనికుల్ని నియమించినట్లు నేడు లోక్యసభలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

ఈ పాకిస్థానీయుల అతిక్రమించడం నట్టు శక్తి చాలా తేలిక అనికూడా శ్రీ నెహ్రూ అన్నారు. భద్రతాచర్యలు ఎంత జాగ్రత్తగా తీసుకోబడినప్పటికీ ప్రతిగ ఆలోచిత భద్రతాచర్యలు పేరుతో ఎవరో ఒకరు ఉండడం పోధ్యపడదుకదా. అయినా యీ చర్యల్ని అధికంచేసి సైనికుల సంఖ్యను పదుంబడిరెరడిగని శ్రీ నెహ్రూ తెలిపారు.

జూన్ 28 వ ఒక సాయుధ పాకిస్థానీయుడు భారత సరిహద్దుల్లోకి వచ్చి అటవీశాఖ నిబ్బందిపై దౌర్జన్యాలు జరిపిన సంఘటనపై త్రిపుర ప్రభుత్వం పాకిస్థాన్‌కు అభినందన తెలిపింది, భారతంలోని దివ్యాటి పైకాలు మరల కూడా ఈ విషయం చేపట్టారు: కాని ఇంకా జరుపబడి రాలేదని విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ దినేశ్ సింగ్ తెలిపారు. ఈ ప్రాంతములో సరిహద్దులు స్పష్టీకరించబడ్డాయనీ స్తంభాలుకూడా పాతారనీ, కొన్ని చోట్ల స్థలాలు శేషపోవడంతోపాటు ఒకటి రెండు స్థలాలు వివాదాలు కూడా ఉన్నాయనీ వివరించడంజరిగింది.

పశ్చిమబెంగాల్, తూర్పు పాకిస్థాన్ సరిహద్దుల్లో పాకిస్థాన్ దళాలు కందకాలు త్రవ్వాయనీ అన్న ప్రశ్నకు శ్రీ దినేశ్ సింగ్ పాకిస్థాన్ భూభాగంలో 9 కందకాలు త్రవ్వబడ్డాయనీ రాజపాహి, కుష్టియా జిల్లాలో దక్షిణ తెరువారీ ప్రాంతంలో కూడా కందకాలు త్రవ్వబడినట్లు తెలుస్తున్నదనీ కాని వివరాలు తెలియరాలేదనీ అన్నాడు.

పాశ్చాత్య రచయితలకు ఆందవి సామాన్యులు

భారతీయ నవలాకారులు చిత్రించాలని సూచన

లండన్, ఆగస్టు 24

ప్రపంచంలోని నవలా రచయితల పైభాగి గురించి ఎడింబరో రచయితల సభలో నిన్న జరిగిన చర్చనుముగింపు చేస్తూ నవలా రచయితలలో భారతీయ నవలా రచయిత శ్రీ కుశ్వంత్ సింగ్ ఒకరు.

సుప్రసిద్ధ ఇంగ్లీషు అమెరికన్ నవలా రచయితలకు యువ భారత రచయితలు చాలా ఋణపడి ఉన్నారు శ్రీ కుశ్వంత్ సింగ్, పాశ్చాత్య రచయితలలో కొందరికి అందని మానవతా సమస్యలను భారతీయ రచయితలు చిత్రించగలరని ఉంటుందని వివరించి శ్రీ ఆర్. కె. నారాయణ్‌కు తోడుగా నిల్చారు. ఆంగస్ విల్సన్, హెన్రీమిల్లర్, కె కె ఆ పెస్టు, మురీస్పార్క్, జాన్‌కెస్టర్ కూడా ప్రసంగించినారు.

.....

బెర్లిన్ సరిహద్దులు

పారిపోతున్న పోలీసు మృతి, మరో విద్యార్థి విజయవంతంగా పరారీ

బెర్లిన్, ఆగస్టు 24

గతరాత్రి ఒక తూర్పు జర్మన్ విద్యార్థి ఎలాంటి ఆటంకం లేకుండా సరిహద్దుల్ని రహస్యముగా దాటి పశ్చిమబెర్లిన్ చేరుకోగలిగాడు. అంతకుపూర్వం కొన్నిగంటల ముందే పశ్చిమ బెర్లిన్‌కు పారిపోతున్న ఒక పోలీసును తూర్పు జర్మన్ దళాలు కాల్చివేశాయి.

—

జాలూరుగ్రామంలో అరవ తరగతికి పారితోషికోత్సవం

(సూ. వి)

భువనగిరి, ఆగస్టు 24

నల్లగొండజిల్లా భువనగిరితాలూకా జాలూరుగ్రామంలో అరవ తరగతికి 12వ తేదీన జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. యస్. రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. తర్వాత శ్రీ ఎ. రామచంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశము జరిగింది కూడా. సమావేశములో జాలూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. రాములు పాఠశాల నివేదికను చదివించారు. తరువాత శ్రీ రామచంద్రారెడ్డి విద్య ప్రాముఖ్యత గురించి ఉపన్యసించారు.

గ్రామాల్లో గృహనిర్మాణానికి మూడోప్రణాళికలో 12.7 కోట్లు

పట్టణాభివృద్ధి, గృహనిర్మాణాలనిమిత్తం 142 కోట్ల కేటాయింపు

న్యూఢిల్లీ ఆగస్టు, 24

పట్టణఅభివృద్ధి, గృహనిర్మాణం నిమిత్తం తృతీయప్రణాళికలో రూ॥ 142 కోట్లు కేటాయించ బడింది. ఇందులో గ్రామీణ గృహనిర్మాణం నిమిత్తం ప్రత్యేకించిన సొమ్ము 12. 7 కోట్లు.

పట్టణ, గృహనిర్మాణ సరఫరా మంత్రిత్వశాఖ కాలూపుపాల్లమంటు ఇష్టగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశంలో గృహనిర్మాణం సరుత్తం తృతీయ ప్రణాళికలో చేసిన కేటాయింపు ఎంతమాత్రంసంతృప్తి కలిగించలేదని సభ్యులు అభిప్రాయపడ్డారు. సమ సమాజాన్ని స్థాపించాలంటే ప్రజలకు వసతి అవసరాన్ని తగినంతగా సమకూర్చడం అవసరమని సభ్యులు పోల్చిచెప్పారు. అందువల్ల గృహ నిర్మాణానికి అధికముగా కేటాయింపులు అవసరమని కార్యక్రమానికి ఆత్యధిక ప్రాధాన్యం యివ్వాలనీ, సభ్యులు హెచ్చరించారు.

ఈ సమావేశాలకు పట్టణ, గృహనిర్మాణ సరఫరా మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా అధ్యక్షత వహించారు. ఈ మంత్రిత్వశాఖ కాలూపు ఉపమంత్రులు పర్వ శ్రీ పి. యస్. హన్స్కార్, జగన్నాథ రావు జోషి సమావేశంలో పాల్గొన్నారు.

గృహ నిర్మాణ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో కూడా సమావేశాలు జరిపి ఉన్నామని పట్టణాలు పెరగడం గ్రామాలలో వసతిపరిస్థితులు దుర్భరంగా వుండడం దృష్ట్యా యీసమస్యను సరిగా పరిష్కరించాలంటే యింకా చాలాసొమ్మును మంజూరు చేయవలసివుంటుందనీఇంచుమించుమన్ని రాష్ట్రప్రభుత్వాలు తమకు తెలియజేశాయని శ్రీ ఖన్నా యిష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశంలో వెల్లడించినట్లు తెలుస్తున్నది. గృహనిర్మాణానికి అడనవు విధులకు సమకూర్చడం వీలవుతుందేమో తెలుసుకునే నిమిత్తం కూడా ప్లానింగుకమిషన్‌తోనూ, ఆర్థిక మంత్రిత్వశాఖతోనూ యీ సమస్యమీద చర్చ జరుగుతుందని శ్రీ ఖన్నా వెల్లడించారని తెలుస్తున్నది. గృహ సమస్య ప్రత్యేక దృష్ట్యా ఇంత వసతు గ్రామీణ గృహనిర్మాణ పథకం క్రిందఅగిన పురోగతి అంత తృప్తికరంగాలేదని సభ్యులు అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది. దేశమంతటా గ్రామాలలోని గృహాలను పునర్నిర్మించడం యీపథకం ఉద్దేశ్యమనీ, దాన్ని ఎంచుకున్న గ్రామాలన్నీ సమూహ గ్రామాలుగా రూపొందించడంతోనే యీపథకం తయారు చేయబడిందని మంత్రి వివరించారు. అన్ని గ్రామాలను పునర్నిర్మించాలంటే అమితమైనసొమ్ము కావలసి వస్తుందని ఇప్పు డతడు సొమ్ము అందుబాటులో లేదని తయన అన్నారు.

—

శ్రీ మాకునూరు ధర్మారావు యెన్నిక

చెల్లనేరదని ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పు

వరంగల్, ఆగస్టు 24

జనరల్ యెన్నికలలో జరిగిన శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ దేవరకొండ హనుమంతరావుతో పోటీచేసి స్వతంత్ర అభ్యర్థి శ్రీ మాకు మాణిక్యరావు యెన్నిక చెల్లనేరదని సభ్యత్వ యెన్నికల ట్రిబ్యునల్ సభ్యులు సెప్టెంబరు 11వ తేదీన తీర్పు చెప్పారు.

గత ఎన్నికలలో ప్రత్యర్థులకు 16,612 ఓట్లు వచ్చాయి. ధర్మారావు యెన్నికను రద్దు చేస్తూ శ్రీ హనుమంతరావు వేసిన ఎన్నికల పిటిషన్ కొంత మేరకు ఆమోదించి ధర్మారావు యెన్నిక చెల్లనేరదని ట్రిబ్యునల్ తీర్పు చెప్పింది. పిటిషన్‌లో దరఖాస్తుదారు తన సమస్యలు యెన్నికైనట్లు ప్రకటించుమని కోరిన అభ్యర్థనను త్రిప్పివేసింది.

—..... (ఎ. ఎన్. ఎస్.)

విమానంకూలి 23 మంది మృతి

బ్రాగోటా (కొలంబియా), ఆగస్టు 24

ఉత్తర కొలంబియాలో ఇరవాలా నెర్మ్ జా విమానాశ్రయమునుండి బయలుదేరిన వెంటనే ఒక డిసి-3 విమానం కూలిపోగా 23 మంది మరణించారు. 8 మంది మాత్రమే బ్రతికి బట్టకట్టారు. విమానము బయలుదేరిన తర్వాత గాలిలో మండిపోతూ కూలిపోయింది —.....

అస్సాంలో 5 జిల్లాలకు వరదనష్టం

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిచే 12 న్నర వేలు విరాళం

కలకత్తా, ఆగస్టు 24

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ అస్సాం వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికిమండి రు. 12500/- మంజూరు చేశారు.

అస్సాంలో కట్టలు పూర్తిగా వరదలవల్ల నష్టపోయాయి.

—....

కేంద్ర టెక్స్‌టైల్స్ కమిషనర్ హఠాన్మృతి

బొంబాయి, ఆగస్టు 24

భారతప్రభుత్వ టెక్స్‌టైల్స్ కమిషనర్ శ్రీ డబ్ల్యు. ఆర్ నాయుడు తన 61వ యేట నిన్న సాయంత్రం హఠాత్తుగా ఇక్కడ చనిపోయారు. మొన్న రాత్రి ఆయనకు పొట్ట ఉబ్బరింపుగా ఉండి పన్న ఉదయమునుండి స్పృహకోల్పోయింది. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

శ్రీ నాయుడు 1944 నుండి 51 వరకు కేంద్రప్రభుత్వ వ్యవసాయశాఖ గజాంతో పశుపోషకుడుగా పనిచేశారు. తర్వాత ఆ శాఖ కార్యదర్శి అయ్యారు. 1960లో ఆయన టెక్స్‌టైల్స్ కమిష

కిర్లోస్కర్

1888 లో స్థాపించబడినది



యంత్రపు చెరుకు గానుగలు

కిర్లోస్కర్ చెరుకు గానుగలు, అతిస్వల్ప ఖర్చుతో అత్యధికంగా రసమును తీయుటకు, తదితర గానుగల కంటె ఎక్కువ పాదుపైనవి, నమ్మకమైనవి, వేగమైనవి. రోలర్లు, గేర్లు, బేరింగులు మొదలైనట్టి ముఖ్యభాగముల్ని అన్నిఋతువులు సంవత్సరాల కొఖదీ నిరాటంకంగా పనిచేయునట్లు ఎన్నికైన ఉక్కు, పోత ఇనుము, పిరింగి లోహములతో తయారు చేయబడినవి. ఇవి 5,10,15, గుఱ్ఱాల పవర్ సైజులలోను, పశువులచేత లాగబడునట్టి రకములు, 2,4,6, ఎడ్ల సైజులలోను నిర్మించబడినవి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్ (సౌత్ సతారా జిల్లా)

బ్రాంచి ఆఫీసు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్. 333/2 జి 3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఆంధ్ర).

మంచి విలువనిచ్చు ఆస్తుల వేలం

26-8-1962 ఆదివారం.

(1) ఉ: 10-30 గం॥ నగర మధ్యన ఆఫ్ జిల్ గంజ్ టూ స్ట్రిప్టాండు వద్ద విశాలం బిల్డింగ్ నెం. సింగిల్, డబుల్ స్టోరీస్ మూడు భాగములలో కుర్చీలు, మరియు పై భాగములు నెలకు రు. 140/- కిరాయివచ్చుచున్నవి. విశాపగృహములను కొన్నవారికి రిజిస్ట్రేషన్ సమయములో స్వాధీనము చేయబడును.

(2) సా: 4-30 గం॥ గోపాలపురం, నాగమ్ లైన్స్, హిందీనగర్ లో ఎస్టేబిషన్ గ్రౌండుకు అనుకొనియున్న ఆ పక్కా ఇల్లు నెం. 5-5-1005 కొన్నవారికి రిజిస్ట్రేషన్ సమయములో వారికి స్వాధీనము చేయబడును.

పైన పేర్కొనబడిన సమయములో ప్రదేశములయందు రెండు ఆస్తులు ఎక్కువ పాటదారులు వేలం జేయబడును.

వివరములకు సంప్రదించండి:

కె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్ దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యాలయం

సికింద్రాబాద్ డివిజన్.

